క్లుప్తంగా

3, 29 వార్డుల్లో మెట్టు యశోదమ్మ ప్రచారం


ఓటర్లను అభ్యర్థిస్తున్న మెట్టు యశోదమ్మ

రాయదుర్గంటౌన్: పట్టణంలోని 3, 29 వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, వార్డు ఇన్‌చార్జ్‌లు సిద్దేశ్వర, మహిళా విభాగం పట్టణ కన్వీనర్ వైజాగ్ రిబ్కా, పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో చేనేత విభాగం జిల్లా నాయకుడు నాగప్ప, కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, దేవరాజు, తట్టే మంజునాథ, కోఆప్షన్ సభ్యుడు నజీర్, వైజాగ్ రవి తదితరులు పాల్గొన్నారు.

తలారి ఉష ఆధ్వర్యంలో ప్రచారం


ఒంటిమిద్ది గ్రామంలో ప్రచారం చేస్తున్న తలారి ఉషా, నాయకులు

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటీ పరిధిలో 3, 12 15 వార్డుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సతీమణి ఉషా ఆధ్వర్యంలో గురువారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, కౌన్సిలర్ సురేష్, రాష్ట్ర విద్యార్థి విభాగ కార్యదర్శి షెక్షా, నాయకులు తలారి శ్రీకాంత్, ఎర్రిస్వామి, మంజు, సత్తి, గోపాల్, బిక్కినాగలక్ష్మి, టైలర్ శీన, కిరిటీ, నారాయణ, రాము, నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘన


బసాపురంలో ఇళ్లపై టీడీపీ జెండాలు ఉంచిన దృశ్యం

కళ్యాణదుర్గం: కుందుర్పి మండలం బసాపురంలో టీడీపీ నాయకులు ఎన్నికల నిబంధనలను తుంగలోకి తొక్కారు. గురువారం బసాపురం గ్రామంలో ఎన్నికల నిబంధనలను అతిక్రమించి ఇళ్లపై టీడీపీ జెండాలు ఉంచారు. ఓ వైపు టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు, మరోవైపు టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ఫొటోలు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేశారు. ఎన్నికల స్క్వాడ్, ఎక్స్‌పెండేచర్ అధికారి బృందాలు తనిఖీ చేస్తున్నా టీడీపీ జెండాలు ఉంచడంపై పలువురు మండిపడుతున్నారు.

'పది' ప్రతిభావంతులకు మెడల్స్ అందజేత


మెడల్స్, ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ఏపీఎన్జీవో భవనంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. మెడల్స్, ప్రశంసాపత్రాలు అందించారు. ముఖ్య అతిథులుగా ఎంఈఓ-2 వెంకటరమేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరేష్, అనంతపురం జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు బంగి శివ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగార్జున, జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లు ఆస్పత్రిని సందర్శించిన డీసీహెచ్ఎస్


వైద్య సేవలపై ఆరా తీస్తున్న డీసీహెచ్ఎస్ పాల్ రవికుమార్

కణేకల్లు: కణేకల్లు ప్రభుత్వాస్పత్రిని డీసీహెచ్ఎస్ పాల్ రవికుమార్ గురువారం సందర్శించారు. ఓపీ రూమ్, జనరల్ వార్డు, క్యాజువాలిటీ వార్డుల్లోకెళ్లి వైద్యసేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు, సిబ్బంది సేవలు సరిగా అందిస్తున్నారా? ఏవైనా ఇబ్బందులున్నాయా? అంటూ ప్రశ్నించారు. 24 గంటల ఆసుపత్రి కావడంతో రోగులు ఇబ్బందులు పడకుండా డ్యూటీ డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. దంతవైద్యసేవల కోసం మరికొన్ని పరికరాలు అవసరమని వాటిని త్వరలో అందుబాటులో ఉంచి మెరుగైన సేవలందించేలా చర్యలు తీసుకొంటామని ఆయన తెలియజేశారు. డాక్టర్లు నిరీషా, మహీంద్రా, షరీఫ్, పావని, హర్షవర్ధన్, జయశ్రీ తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

కంబదూరు: మండలంలోని తిమ్మాపురం సచివాలయం-2 పరిధిలోని విజయ్, సోమశేఖర్, మారుతి, లక్ష్మీనారాయణ,భారతి అనే వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు.

వైఎస్సార్‌సీపీతోనే ఉజ్వల భవిష్యత్

- ఎన్నికల రోడ్‌షోలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య


మలయనూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, పక్కన పార్టీ నేత ఉమా

కుందుర్పి: వైఎస్సార్‌సీపీతోనే భావితరాలకు భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య పేర్కొన్నారు. కుందుర్పి మండలంలోని యర్రగుంట, అల్లాపురం, మాయదార్లపల్లి, బి.కొత్తూరు, ఏళ్ల చింత, బొమ్మజిపల్లి, తమ్మయ్యదొడ్డి, బండమీదపల్లి, మలయనూరు, శీగలపల్లి, నాగేపల్లి, కొల్లారహట్టి, శ్రీమజ్జనపల్లి, వడ్డేపాళ్యం గ్రామాలలో గురువారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, పార్టీ నేత ఉమా మహేశ్వర నాయుడుతో కలిసి ఎన్నికల రోడ్ షో నిర్వహించారు. తలారి రంగయ్య మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని సంక్షేమం, అభివృద్ధి కేవలం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమైందన్నారు. నియోజకవర్గంలో 114 చెరువులకు బీటీపీ కాలువలు తవ్వి సాగు, తాగునీరు ఇచ్చేది వైఎస్సార్‌సీపీనేనని స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతకు పరిశ్రమలు స్థాపించి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

99 శాతం హామీలను నెరవేర్చాం..

మాట తప్పకుండా ఇచ్చిన హామీ మేరకు 100 హామీల్లో 99 శాతం హామీలు నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందని రంగయ్య అన్నారు. 58 నెలల్లో వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందించారన్నారు. తాను 16 ఏళ్ల సర్వీసు ఉన్నా, ఉద్యోగాన్ని వదిలి ఎమ్మెల్యేగా కళ్యాణదుర్గానికి సేవ చేయడానికి వచ్చానన్నారు. కళ్యాణదుర్గం వ్యక్తి కాదు..నియోజకవర్గ కష్టసుఖాలు తెలియని వ్యక్తి ఆరేళ్ల క్రితం 114 చెరువులకు నీరు ఇస్తానని, పనులు టెండరు దక్కించుకున్న వ్యక్తి ఇప్పుడు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వచ్చాడన్నారు. టీడీపీ హయాంలో తవ్విన బీటీపీ కాలువ భూ నిర్వాసితులకు కూడా సీఎం వైఎస్ జగనన్న 840 ఎకరాలకు పరిహారం ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్నికల ముందు రాజకీయ ముసుగుతో వచ్చాడని, ప్రజా సేవ చేయని వ్యక్తి, రెండు ప్రభుత్వాల్లో కాంట్రాక్టరుగా చేసిన వ్యక్తి టీడీపీ అభ్యర్థిగా వచ్చాడన్నారు. యర్రగుంటలో ఓంకేష్ అనే వైఎస్సార్‌సీపీ నాయకుడు మృతి చెందడంతో తన సోదరుడు హరీష్ తన బైకుపై ఓంకేష్ చిత్రపటాన్ని పెట్టుకొని ప్రచారం చేశారు. కార్యక్రమంలో కురుబ సంఘం తాలూకా అధ్యక్షుడు దొణస్వామి, జెడ్పీటీసీలు రాధాస్వామి, బొమ్మన్న, ఎంపీపీ నాగరాజు, వైస్ ఎంపీపీలు శ్రీలక్ష్మి, భీంరెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి, మాజీ సర్పంచు సుదర్శన్ రెడ్డి, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, జేసీఎస్ కన్వీనర్ రాము, సింగిల్ విండో అధ్యక్షుడు వన్నూర్‌రెడ్డి, సర్పంచులు జగన్, ప్రభాకర్, అతావుల్లా, విజయ్, ఓబన్న, గంగాధర్, బొమ్మయ్య, రామ్మూర్తి, కురుబ సంఘం అధ్యక్షుడు గోపాల్, మార్కెట్ యార్డు డైరెక్టర్ లింగప్ప, వెంకటేశులు, ఎంపీటీసీ హనుమంత రాయుడు, మాజీ జెడ్పీటీసీ రాజగోపాల్, కుందుర్పి రమేష్, శివారెడ్డి, నాగి రెడ్డి, తమ్మయ్యదొడ్డి రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ మంజునాథ్, లింగన్న, పెద్ద ఓబిలేశు, నాగలక్ష్మి, కరిగానిపల్లి తిప్పేస్వామి, బొమ్మలింగ, తిమ్మరాజు, నిజవళ్లి బా బు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే అభ్యర్థి రోడ్‌షో

కంబదూరు: మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య శుక్రవారం రోడ్ షో నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలరాజు యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు ములకనూరులో రోడ్‌షో ప్రారంభమై చెర్లోపల్లి, గొల్లపల్లి, ఐపార్సుపల్లి, గూళ్యం, కొత్త ఐపార్సుపల్లి,కంబదూరు మసీదు, కొత్తమిద్దెల, పాళ్లూరు, వెంకటంపల్లి, దేవేంద్రపురం తండా, ఎర్రమల్లేపల్లి, వైసీపల్లి, రాంపురం, నూతిమడుగు, సీపీ తండా,తిప్పేపల్లి గ్రామాల మీదుగా రోడ్‌షో ఉంటుందన్నారు.

చంద్రబాబు మేనిఫెస్టోను బీజేపీయే నమ్మలేదు

- వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్


మాట్లాడుతున్న చామలురు రాజగోపాల్,నాయకులు

కంబదూరు: అమలు చేయలేని హామీలతో ప్రజలను మరోమారు మోసగించేందుకు చంద్రబాబు, పవన్‌లు సిద్ధమయ్యారని టీడీపీ విడుదల చేసిన మేనిఫెస్టోను బీజేపీనే నమ్మలేదని వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్ అన్నారు. గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, మండల కన్వీనర్ బాలరాజు, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్, మైనార్టీ నాయకుడు దాదు, నాయకులు సునిల్, కుర్లపల్లి గంగాధర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు.. అధికారం కోసం అబద్ధాలు చెప్పడం, మోసాలు చేయడం అలవాటన్నారు. సీఎం వైఎస్ జగన్‌అన్ని వర్గాల వారికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తే, చంద్రబాబు మాత్రం బడుగు, బలహీన వర్గాలైన ఎస్సీ,ఎస్టీ,మైనార్టీల రిజర్వేషన్లు ఎత్తేస్తామని చెప్తున్న బీజేపీతో అంటకాగుతుండడం దుర్మార్గమన్నారు.

పేదలంటే చంద్రబాబుకు కడుపుమంట

- ఎన్నికల ప్రచారంలో మెట్టు గోవిందరెడ్డి


కెంచానపల్లి ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం రూరల్: టీడీపీ అధినేత చంద్రబాబుకు పేదలంటే కడుపుమంట అని, అందుకే పింఛన్లు నేరుగా ఇవ్వకుండా మాజీ ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్‌ను అడ్డుపెట్టుకొని అడ్డుకున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి విమర్శించారు. గురువారం మండలంలోని కెంచానపల్లి, కాశీపురం, టి.వీరాపురం, గ్రామదట్ల గ్రామాల్లో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జున, శివారెడ్డి, బోర్‌వెల్ నాగిరెడ్డి, గ్రామ సర్పంచులు భారతి, ఓబుళమ్మతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మెట్టు మాట్లాడారు. దోపిడీదారులు, కబ్జాదారులు , సహజ సంపద దోచుకున్న దొంగలను నమ్మి మోసపోవద్దని ఆయన ఓటర్లకు సూచించారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసినా ప్రజా సంక్షేమాన్నిపట్టించుకోని చంద్రబాబు..ఈసారి గెలిపిస్తే ఏవేవో చేస్తానని చెప్పి ప్రజలను వంచిస్తున్నారని అన్నారు. తెలిసీ, తెలిసీ సైకిల్ గుర్తుకు ఓటేసి మరోసారి మోసపోవద్దన్నారు. మంచి చేసేవారిని మరవవద్దని, ముంచేవారిని నమ్మవద్దని ఆయన ప్రజలను కోరారు. ఫ్యాన్ గుర్తుకు రెండుసార్లు ఓట్లేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కెంచానపల్లి బుజ్జి, మురహరి, ఆంజనేయులు, గాజుల సూరన్న, మల్లికార్జున, గొల్ల శివప్ప, జంగమ మల్లికార్జున, జలంధర్ నాయుడు, కాశీపురం తిమ్మప్ప, తిప్పేస్వామి, ఉపసర్పంచ్ శేఖర్ , వీరాపురం మహేష్ , గొర్ల రామాంజనేయులు, బొమ్మయ్య, ఎంపీటీసీ రాజమ్మ, కాదలూరు ఆంజనేయులు, లక్ష్మిరెడ్డి, వెంకటరామిరెడ్డి, డాక్టర్ గంగాధర, ఈడిగ నారాయణ, ఈడిగ ప్రకాష్, అశోక్, ఈడిగ లక్ష్మన్న, కాదలూరు బొమ్మయ్య, కాదలూరు చిత్రయ్య, ఓబిలో హనుమంతు, గడార్ల సుంకన్న, చిలకరి మల్లికార్జున, సుగ్లప్ప గారి ఆంజనేయ, పాటిల్ రఘునాథ్ రెడ్డి, కావలి రాజప్ప, పాతయ్య, రామంజి, గంగాధర్, కుమారస్వామి, ఎంపీటీసీ అరుణ్ కుమార్, భీమన్న, శ్యాంసుందర్ రెడ్డి, రాయంపల్లి రామాంజినేయులు, జంగమ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పుష్పావతి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే కురుబల అభివృద్ధి


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ

బొమ్మనహాళ్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే కురుబలు అన్ని విధాలు అభివృద్ధి చెందారని ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణ అన్నారు. గురువారం మండలంలోని ఉద్దేహాళ్, గోనేహాళ్, బొమ్మనహాళ్, సిద్ధరాంపురం , గోవిందవాడ గ్రామాల్లోని కురుబలతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరనారాయణ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే కురుబలకు న్యాయం జరిగిందన్నారు. సీఎం జగన్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపినా పచ్చమీడియా, ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. చంద్రబాబు అడ్డుగోలు హామీలు, మోసపూరిత వాగ్దానాలు గుప్పిస్తున్నారన్నారు. వాటిని ఎవరూ నమ్మే పరిస్థితి లేదన్నారు. ఐదేళ్లలో చెప్పుకోదగిన ఒక్క మంచి పని చేశావా బాబా? అని నిలదీశారు. సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వనవి కూడా అమలు చేశారని గుర్తు చేశారు. ప్రజలను మభ్య పెట్టే హామీలను సీఎం జగన్ ఎప్పుడు ఇవ్వరని, మాట ఇచ్చారంటే తప్పక నెరవేరుస్తారన్నారు. పార్టీలు, కులమతాలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థిగా తనను, ఎమ్మెల్యే అభ్యర్థిగా మెట్టు గోవిందరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు పామిడి వీరాంజనేయులు, మండల కన్వీనర్ రామాంజనేయులు, సీనియర్ నాయకులు ఈశ్వరరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎంసీహెచ్ రాజ్‌కుమార్, పయ్యావుల సత్యన్న, పరమేశ్వర, యంత్రకాయల వన్నూరప్ప, ఫొటో బసవరాజు, నాగరాజు, కురుబ సంఘం నాయకులు పాల్గొన్నారు.

రాయదుర్గం నియోజక వర్గంలో టీడీపీకి బిగ్‌షాక్


వైఎస్సార్‌సీపీలో చేరిన మురడి టీడీపీ నాయకులు


పార్టీలో చేరిన గుమ్మఘట్ట మాజీ డీలర్ చన్నమల్లప్ప


వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: నియోజకవర్గంలో టీడీపీకి బిగ్‌షాక్ తగిలింది. ఆ పార్టీలోని కీలక నాయకులు గుడ్‌బై చెప్తున్నారు. పార్టీకోసం కష్టపడి పనిచేసినా గుర్తింపులేదని టీడీపీ అభ్యర్థి కాలవకు దండంపెట్టేస్తున్నారు. ఇక టీడీపీలో కొనసాగలేమని ముఖ్య నాయకులు తేల్చి చెప్పేస్తున్నారు. గురువారం డీహీరేహాళ్ మండలంలోని మురడిలో కరుడుగట్టిన 18 టీడీపీ కుటుంబాలు గ్రామానికి చెందిన పద్మనాభరెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, బాబు, ఈశ్వర్‌రెడ్డి, మండల కన్వీనర్ వన్నూర్‌స్వామి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ బోజరాజ్‌నాయక్ ఆధ్వర్యంలో మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. టీడీపీని వీడిన కేబీ సంజీవరెడ్డి, బెళుగుప్ప హనుమంతరెడ్డి, కేబీ ఆంజనేయులు, కేబీ రామచంద్రారెడ్డి, ముగలద గంగప్ప, తుంకరపల్లి తిప్పేస్వామి, గజిమప్ప గారి దేవేంద్ర, సొంద్రప్ప గారి వన్నూరుస్వామి, ఎం. భీమన్న, దబిలప్ప గారి ఆనంద, యల్లప్ప గారి శివ, కురబ భాస్కర్, కురుబ తిమ్మన్న, కురుబ పరమేశ్వరప్ప, జొల్లప్పగారి తిప్పేస్వామి, తొలప్ప గారి తిమ్మరాజు, రెండుచెర్ల భీమన్నతో పాటు మరో వంద మంది వారి అనుచరులను మెట్టు పార్టీలోకి ఆహ్వానించారు. గుమ్మఘట్ట వైఎస్సార్‌సీపీ నాయకుడు కృష్ణమీన ఆధ్వర్యంలో మాజీ రేషన్ డీలర్ కురుబ గాలి చన్నమల్లప్ప మెట్టు సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమాల్లో కురుబ సంఘం తాలూక అధ్యక్షుడు గురుమల రాజు, మండల అధ్యక్షుడు గోనబావి రామాంజనేయులు, గుమ్మఘట్ట రుద్రముని, కేఎమ్ రాజు, మురడి కి చెందిన ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పద్మనాభరెడ్డి, కన్నూరు మహేష్‌బాబు, బెళుగుప్ప ఈశ్వర్‌రెడ్డి, పాలాక్షిరెడ్డి, గొల్ల నాగరాజు, బాస్కర్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.

ఆర్. కొత్తపల్లిలో టీడీపీ ఖాళీ

రాయదుర్గం: గుమ్మఘట్ట మండలంలోని ఆర్.కొత్తపల్లిలో టీడీపీ ఖాళీ అయ్యింది. గురువారం గ్రామానికి చెందిన మండల వైస్ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, క్లాస్-1 కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో 35 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. పార్టీలో చేరిన కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు, ప్రహ్లాద, గోపాల్, వన్నూరప్ప, జే వేమానంద, జే వెంకటేశులు, జే రాము, ఉమేష్, తిప్పేస్వామి, ఆంజనేయులు, తిప్పేస్వామి, రామాంజినేయులు, ఓబులేషు, వీరేష్, గురుమూర్తి, మారెప్ప, రమేష్, టీ వేమానంద, సీ వీరేష్, మాంతేష్, లక్ష్మన్న, మీసాల రాజు, తిప్పేస్వామి, మీసాల చంద్ర, మీసాల చరణ్, మీసాల తిప్పేస్వామి, రాకేష్, హెచ్ రమేష్, హెచ్ ఆనంద, రుద్రముని, తలారి తిప్పేస్వామి, కబాబ్ కృష్ణ, తలారి సంగప్ప, జే మంజునాథ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి, రంగసముద్రం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు


పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సమక్షంలో పార్టీలోకి చేరుతున్న దృశ్యం


ఓబుళాపురంలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య


పార్టీలోకి చేరిన వారితో తలారి రంగయ్య, ఉమా మహేశ్వరనాయుడు


చాపిరిలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు


పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

కుందుర్పి: మండలంలోని నిజవళ్లి గ్రామ పంచాయతీ ఎం.వెంకటంపల్లికి చెందిన ఏడు టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో గురువారం చేరాయి. యర్రగుంట గ్రామంలో జరుగుతున్న ఎన్నికల రోడ్‌షోలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, పార్టీ నేత ఉమా సమక్షంలో వారు పార్టీలోకి చేరారు. గ్రామానికి చెందిన తిమ్మప్ప, లింగప్ప, నాగప్ప, రాజశేఖర్, ఆశీర్వాదం, బాబు చేరారు. అల్లాపురానికి చెందిన మేఘన గౌడ్ పార్టీలోకి చేరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచు గౌని ప్రభాకర్, కో ఆప్షన్ సభ్యుడు ముజీవుల్లా, సేవాదళ్ జిల్లా జాయింట్ సెక్రటరీ నిజవళ్లి బాబు, డీలర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

కళ్యాణదుర్గం: మానిరేవు పంచాయతీలోని ఓబుళాపురంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో గురువారం చేరాయి. పార్టీ అభ్యర్థి తలారి రంగయ్య సమక్షంలో వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. గోపాల్, ఆంజనేయులు, అఖిల్ యాదవ్, శ్రీరాములు, కొండన్న, గంగన్న, అవినాష్, నరసింహులు, సర్దానప్ప, కుళ్లాయప్ప, హెచ్. నరసింహులు, రామాంజనేయులు, జి.రామాంజనేయులు, అక్కమ్మ, అనిత, అనంతమ్మ, హెచ్.రామాంజనేయులు, రమాదేవి, రామలక్ష్మి, విజయలక్ష్మి, కె.రామాంజనేయులు తోపాటు 21 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. నాయకులు గొల్లపల్లి రామాంజినేయులు, యర్రంపల్లి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: మానిరేవు నుసికొట్టాల గ్రామం నుంచి 13 కుంటుబాలు గురువారం టీడీపీ, కాంగ్రెస్ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. మాజీ సర్పంచ్ జయప్ప, మాజీ సర్పంచ్ కృష్ణానాయక్, మాజి సర్పంచ్ మల్లన్న, గోపాల్, నల్లప్పరెడ్డి, మంగళ అప్పన్న, పోతన్న, చక్రవర్తి నాయక్, రాజారెడ్డి, గాంధీ, వెంకటేష్, బీమ్లా నాయక్, శంకర్‌నాయక్, తదితర కుటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. సర్పంచ్ జోజిరెడ్డి, హనుమంతప్ప, మాజీ సర్పంచ్, ఓబుళపతి, మల్లన్న, రాజరెడ్డి, శీనప్ప, శ్రీరామ్‌నాయక్ పాల్గొన్నారు.


ఐపార్సుపల్లిలో..: కంబదూరు మండలం గొల్లపల్లి పంచాయతీ ఐపార్సుపల్లికి చెందిన ఆరు కుటుంబాలు టీడీపీ, కాంగ్రెస్‌ను వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. గ్రామానికి చెందిన టీడీపీ శివన్న, కాంగ్రెస్ నుంచి నారాయణ, రామాంజనేయులు, శ్రీనివాసులు, రామలింగప్ప, లింగప్పలు పార్టీలోకి చేరారు. గొల్లపల్లి రామాంజినేయులు, కృష్ణమూర్తి, రామాంజనేయులు, సూర్య నాయక్ పాల్గొన్నారు.


కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని చాపిరి గ్రామంలో గురువారం సుమారుగా 20 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. వారిలో గునిపల్లి నాగన్న, బెండల మర్రెప్ప, హెచ్. సుధాకర్, బలరాం, రాజు, హనుమంతు, అంకంపల్లి హనుమంతు, అంకంపల్లి మల్లేష్, అంకంపల్లి గోవింద్, ధనంజి, ఇమాం సాహెబ్, తిమ్మరెడ్డి, బొమ్మపల్లి వెంకటేష్, వెంకటేష్, పింజరి చిన్నబాబు, మల్లేష్, తలారి అశోక్, గొల్ల లోకేష్, నాగార్జున, 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. కార్యక్రమంలో నారాయణపురం వెంకటేశులు, శివారెడ్డి, కొత్తూరు బాబు, రేవన్న పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లులో వైఎస్సార్‌సీపీ కార్యకర్త గొల్ల ఎర్రప్ప గారి ఈరప్ప గురువారం ఆకస్మికంగా మృతి చెందాడు. వైఎస్సార్‌సీపీ నేత మాదినేని ఉమామహేశ్వరనాయుడు ఈరప్ప మృతదేహానికి నివాళుల ర్పించారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించండి


జెల్లిపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు


గుండిగానిపల్లిలో ప్రచారం చేస్తున్న దృశ్యం

కంబదూరు: ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను గెలిపించాలని తలారి కృష్ణ, ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలురు రాజగోపాల్ ఓటర్లను అభ్యర్థించారు. గురువారం మండలంలోని జెల్లిపల్లిలో వారు ప్రచారం చేశారు. కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, నాయకులు డాక్టర్ బొమ్మయ్య ,క్రాంతి, రామాంజి, రామకృష్ణ, కుర్లపల్లి గంగాధర్, అంజి, అనిల్,రమేష్, మహిళా నాయకురాలు లక్ష్మిదేవమ్మ పాల్గొన్నారు.

గుడిపల్లిలో ఇంటింటా ప్రచారం

బ్రహ్మసముద్రం : మండలంలోని గుడిపల్లిలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వాల్మీకి సంఘం నాయకులు గురువారం ఇంటింటా ప్రచారం చేశారు. వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు గోవిందు, మండల యూత్ కన్వీనర్ కొండాపురం రాము, జనార్దన, గజేంద్ర, మంజు, కిష్ట పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : మండలంలోని గుండిగానిపల్లిలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని గురువారం ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుజాతమ్మ, వైఎస్ఆర్ సీపీ నాయకులు చిక్కిరప్ప, నాగిరెడ్డి, నాగభూషణ, శివశంకర పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని గరుడాపురం, ఉప్పొంక, ఎర్రంపల్లి, కుర్లపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకురాలు చందనశివాజీ ఆధ్వర్యంలో గురువారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో మహేష్, గజేంద్ర, దొణతిమ్మప్ప, రాము, తిప్పేస్వామి, నాగరాజు, సోము, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

బొమ్మనహాళ్: మండలంలోని గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ యు.పద్మ అన్నారు. గురువారం ఇన్‌చార్జ్ ఎంపీడీఓ గరునాథ్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి కొందరు అధికారులు గైర్హాజరు కావడంతో ఎంపీపీ అసహనం వ్యక్తం చేశారు. వైస్ ఎంపీపీలు రమేష్, నాగరత్నమ్మ, అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

కుందుర్పి : కదరంపల్లిలో రైతు అంజన్ రెడ్డికి చెందిన గడ్డివాముకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో గడ్డి వాము పూర్తిగా కాలిపోయింది. రూ.లక్ష నష్టపోయినట్లు బాధితుడు వాపోయాడు.బాధితుడు పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశాడు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని బీటీపీ రోడ్డుపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బ్రహ్మసముద్రం మండలం వేపలపర్తికి చెందిన గొర్ల మంజునాథ గాయపడ్డాడు. అతన్ని స్థానికులు ఏరియా ఆస్పత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బొమ్మనహాళ్: మండలంలోని గౌనూరుకు చెందిన పరమేష్ (42) బళ్లారి విమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు.. పరమేష్ బుధవారం రంగాపురం క్యాంపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు, కుటుంబ సభ్యులు బళ్లారి విమ్స్‌కు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులున్నారు.

నాటు సారా స్థావరంపై దాడులు

కంబదూరు: పాళ్లూరు గ్రామ పొలాల్లో ఉన్న నాటు సారా తయారీ స్థావరంపై పోలీసులు గురువారం దాడి చేశారు. 1000 లీటర్ల నాటుసారా ఊటను ధ్వంసం చేశారు. తయారీ దారుడి నుంచి 50 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. ఏఎస్ఐ ఓబుళపతి, కానిస్టేబుల్ లోకేష్, అంజి, హరీష్, హోంగార్డు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పింఛన్‌దారులతో బ్యాంకుల కిటకిట

రాయదుర్గంటౌన్: చంద్రబాబు హయాంలో పింఛన్ల కోసం పడరాని పాట్లు పడ్డాం.. మళ్లీ ఆయన వల్లే కష్టాలు పడాల్సి వస్తోందని పింఛన్‌దారులు అస హనం వ్యక్తం చేశారు. బ్యాంకులకు జమ చేసిన పింఛన్ సొమ్ము డ్రా చేసేందుకు పట్టణంలోని బ్యాంకుల్లో పింఛన్‌దారులు క్యూకట్టారు. అనేక మంది గురువారం పడిగాపులు కాశారు. పట్టణంతోపాటు గ్రామాల నుంచి పింఛన్‌దారులు తమ ఖాతాలు గల బ్యాంకు వద్దకు వచ్చారు. పట్టణంలోని మారెమ్మగుడి ఏరియాకు చెందిన సంజీవమ్మ అనే వృద్ధురాలు యూనియన్ బ్యాంకులోపల డబ్బులు డ్రా చేసేందుకు నిలబడే శక్తిలేక సొమ్మసిల్లి కూర్చుండిపోయింది. బ్యాంకర్ల జోక్యం చేసుకొని వెంటనే ఆమెకు పింఛన్ డబ్బులు పంపిణీ చేసి ఇంటికి పంపించారు. టీడీపీ తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.

5న ఉచిత సున్తీ

రాయదుర్గంటౌన్: పట్టణంలోని జామియా అన్వారుల్ ఉలుమ్ మదరసాలో అంజుమన్ అఖ్వతుల్ ఇస్లాం కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 5న పేద కుటుంబాల పిల్లలకు ఉచిత సున్తీ(వడుగులు) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కమిటీ అధ్యక్షుడు బ్రెడ్ సర్మాస్ తెలిపారు. ఈ మేరకు గురువారం మదరసాలో సున్తీ కార్యక్రమం వివరాలపోస్టర్లను విడుదల చేశారు.

టీడీపీ ప్రచారంలో వలంటీర్

రాయదుర్గం(డి హీరేహాళ్): డి హీరేహాళ్ మండలంలోని హొసగుడ్డంలో టీడీపీ నాయకులు నిర్వహించిన ప్రచారం లో వలంటీర్ కేబీ గాదిలింగ పాల్గొన్నాడు. వారితో కలిసి ఇంటింటా తిరిగి టీడీపీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఎన్నికల కోడ్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వలంటీర్‌పై స్థానికులు సామాజిక మాధ్యమంలో వైరల్ చేశారు.


టీడీపీ ప్రచారంలో పాల్గొన్న వలంటీర్ గాదిలింగ